


## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 25 మే 2026 పేజీలు : 14

## వ్యవసాయ బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**హుజూర్ నగర్ మే 24 (ప్రజా జ్యోతి)**

మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాధవరాయనిగూడెం గ్రామానికి చెందిన దివ్వెల మహాలక్ష్మి (51) గత



కొంతకాలంగా బీపీ, షుగర్ మరియు ఇతర అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతూ అనేక ఆసుపత్రుల్లో చికిత్స చేయించినప్పటికి ఆమె ఆరోగ్యం కుదుటపడలేదు. దింతో మనోవేదనకు గురైన ఆమె శనివారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా గ్రామం చివర ఉన్న మోదాల చిన రామయ్య వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య పాల్పడిందని తెలిపారు. మృతురాలి భర్త దివ్వెల రవిజనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు, కూతురు ఉన్నారు.



## వెంపటి పంట పొలాల్లో అగ్ని జ్వాలలు.. ద్విచక్ర వాహనం దగ్ధం

వార్త 2లో

## బంగారు మైసమ్మ తల్లి జాతరలో ఎమ్మెల్యే

# బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు

**దామరచర్ల, మే 24,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండలంలోని బాలాజీ నగర్ తండాలో ఆదివారం జరిగిన బంగారం మైసమ్మ తల్లి జాతరలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ప్రతి ఏటాఆనవాయితీగా నిర్వహించే జాతర కు విచ్చేసినప్రజాప్రతినిధులను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించిసత్కరించారు. అనంతరం





గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే బిఎల్ఆర్. నియోజకవర్గ సుఖశాంతులతో, అభివృద్ధితోవిరాజిల్లాలని అమ్మవారినివేడుకున్నారు. జాతరలు ఐకమత్యాన్ని, సోదర భావాన్నిపెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, స్థానిక సర్పంచ్ రమణ, రవితేజ, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తోడుగా ఇందిరమ్మ ఇళ్లను

# ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్







## కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

# ఎమ్మెల్సీ తోడుగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**దామరచర్ల , మే 24,( ప్రజాజ్యోతి ):**

మండలంలోని నర్సాపురంలో ఆదివారం నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం లబ్ధిదారులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిరుపేదల సొంతింటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రభుత్వంలో తాను భాగస్వామి అయినందుకు గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దుతూనే సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, సంక్షేమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హట్యా నాయక్, పాపా నాయక్, మాజీ సర్పంచ్ లు బంటు కిరణ్,ఆడోత్ సైదా నాయక్, గుర్రం భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

**ఆలేరు మే 24 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గెలిచినా టీమ్స్ కు బహుమతి అందజేయడం జరిగింది .ప్రథమ బహుమతి యాదగిరిగుట్ట ద్వితీయ బహుమతి కొలనుపాక గా గెలుపొందారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి , సర్పంచ్ బేధారబోయిన యకమ్మ వెంకటేష్, టంగుటూరు సర్పంచ్ జుకంటి అనిల్, గ్రామశాఖ అధ్యక్షులు జంగా స్వామి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచంధర్ ,చాడ సురేందర్ రెడ్డి, గంధమల్ల రవి ,వర్గ శ్రీశైలం ,కుమ్మరిండ్ల ఆంజనేయులు, ఏదునూరి భాస్కర్ ,ఆర్గనైజర్స్ గంగుల నిఖిల్ ,మామిడాల భాను , సొంటెం ప్రవీణ్ ,హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంపటి పంట పొలాల్లో అగ్ని జ్వాలలు.. ద్విచక్ర వాహనం దగ్ధం

**ఐకెపి కేంద్రానికి తప్పిన పెను ప్రమాదం**

**పది ఎకరాల్లో మంటల తాండవం.**

**అప్రమత్తమైన సర్పంచ్, కార్యదర్శి**

**తుంగతుర్తి, మే 24,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ శివారులోని స్మశాన వాటిక సమీపంలోని పంట పొలాల్లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు వేగంగా వ్యాపించి దాదాపు పది ఎకరాల మేర విస్తరించాయి. దీంతో రైతులు, గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి వీరేందర్ వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గ్రామస్థుల సహకారంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.మంటలను ఆర్పే ప్రయత్నాల్లో ఓ ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది. పక్కనే ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంటలు వ్యాపించకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే ధాన్యం నిల్వలో వ్యవసాయ సామాగ్రి అగ్నికి ఆహుతయ్యే ప్రమాదం ఉండేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.అదృష్టవశాత్తు ఎలాంటి



ప్రాణ నష్టం జరగలేదు. అయితే అగ్ని ప్రమాదంతో పంట పొలాల్లో గడ్డి, ఎండిన అవశేషాలు కాలిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం.సంఘటనపై స్థానిక అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

## కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, మే 24,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో ఆదివారం గుర్తుతెలియని మృతదేహం వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. వన్ టౌన్ సి ఐ ఎం. నాగభూషణరావు తెలిపిన వివరాల మేరకు.రాజీవ్ చౌక్ సమీపంలోని బంటు పార్వతమ్మ ఇంటి పక్కగా రెండు ఇండ్ల మధ్య ఇరుక్కుని చనిపోయి పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం నుండి తీవ్రదుర్గంధం వస్తుండటంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉన్న మృతదేహం వంటిపై బ్లూ కలర్ షార్ట్, మెడలో ఒక తాయిత్తు ఉండగా, వయసు సుమారు 55 - 60 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఎవరైనా మృతదేహం ఆనవాళ్లు తెలిసివారు ఉంటే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ కోరారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి, మృతుడి మరణం పై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ తెలిపారు.

## అంకిరెడ్డిగూడెంలో ధాన్యపు గోదాము ప్రారంభం

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో ఏర్పాటు**

**రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ: మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



**చౌటుప్పల్, మే 24 ( ప్రజా జ్యోతి ):**

రైతులు పండించిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, భద్రపరచేందుకు వీలుగా నూతన నిల్వ కేంద్రాలను అందుబాటులోకి తెస్తున్నట్లు చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం నిల్వ గోదామును ఆదివారం ఆయన ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని రైతులకు ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి గింజనూ కొనుగోలు చేసి సకాలంలో భద్రపరిచేలా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రాసేనరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌస్ ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ చైర్మన్ సుర్వి నర్సింహ గౌడ్, సర్పంచ్ సుర్వి మల్లేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మని సాయి మస్తాన్ యాదవ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గరాసి కుంటలో మట్టి మాయం చేస్తున్న రియాల్టర్లు?

## అధికారుల కనుసన్నల్లోనే మట్టి తరలింపా -?

## రైతుల పేరుతో గుల్ల అవుతున్న చెరువు కుంటలు

**ఆత్మకూర్(ఎం), మే 24:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని బుగ్గరాసి కుంటలో చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రైతుల అవసరాల పేరుతో మట్టి తీసుకుంటున్నట్లు చూపిస్తూ,వాస్తవానికి కొంతమంది రియాల్టర్లు తమ వెంచర్లలో ఆ మట్టిని పోస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రతిరోజూ వందలాది ట్రాక్టర్లు, హిటాచి జేసీబీల సహాయంతో చెరువు నుంచి మట్టి తరలింపు కొనసాగుతుండగా,సెలవు దినాల్లో కూడా ఈ వ్యవహారం నిరాటంకంగా సాగుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. భారీ స్థాయిలో మట్టి తరలింపుతో చెరువు ఆకృతి మారిపోతుండగా, భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంత బహిరంగంగా మట్టి తరలింపు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ వ్యవహారం కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు.ఈ విషయమై సంబంధిత ఏఈ పవన్‌ను సంప్రదించగా,చెరువు నుంచి మట్టి తరలింపుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ఈ విషయం తమ దృష్టికి రాలేదని,వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ఆలేరు మున్సిపల్ కోఆప్షన్ ఇర్ఫాన్ ఇక్బాల్ కి సన్మానం



**ఆలేరు మే 24 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుమున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు ఏం ఏ. ఇంతియాజ్ ఇర్ఫాన్ఇక్బాల్ కి ఆత్మీయ సన్మానం ఆలేరు పురపాలక సంఘం కోఆప్షన్ సభ్యురాలు ఎంఏ ఇక్బాల్ ఇంతియాజ్ ఇర్ఫాన్ గారికి ఆదివారం రోజున ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్×చీఖజ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రజెండా భుజాన వేసుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు గారి సతీమణి ఇంతియాజ్ ఇర్ఫాన్ గారికి కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ఆలేరు శాసనసభ్యులు బీర్ల. ఐలయ్య గారికి, సిపిఎం పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్ముందు ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి కి సన్మానోత్సవం

**ఆలేరు మే 24 ప్రజా జ్యోతి**

బందు సేవా మండలి ఆధ్వర్యంలో సుందరయ్య భవన్లో జరిగిన మహా సన్మానోత్సవములో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామానికి చెందిన తెలంగాణ శ్రమ శక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి ని మాదిగ మహా శక్తి అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు మోత్ పల్లి నరసింహులు , తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వం పల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్స్ చిలుక స్వామి ని అభినందిస్తూ మట్టిలో పుట్టిన మాణిక్యంలా మన జాతిలో చిలుక స్వామి గారు పుట్టడం చాలా గర్వించదగ్గ విషయమని మరియు ట్రాక్మెన్ గా పనిచేస్తూ సౌత్ ఇండియాలోనే ఒక రైల్వే విభాగానికి కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్గా ఎన్నిక రావడం ఆయన యొక్క శ్రమకు నిదర్శనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన శ్రమను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం శ్రమశక్తి అవార్డును ప్రధానం చేయడం యా వత్తు తెలంగాణ నాలుకోట్ల మందికి గర్వకారణమని అన్నారు. డాక్టర్ చిలుక స్వామి ని ఎంతోమంది నాయకులు ప్రజలు ఆదర్శంగా తీసుకుని మీరందరూ చిలుక స్వామి లాగా మీ మీ పనులలో గొప్ప ప్రాధాన్యత చూపించి ముందుకెళ్లాలని చిలుక స్వామి గారి చేసినటువంటి గొప్ప కార్యక్రమాలను మంచి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైల్వే రిటైర్డ్ అధికారి భరత భూషణ్ గారు,బీసీ గురుకుల కార్యదర్శి మల్లయ్య పట్టు ప్రొఫెసర్ ముత్తయ్య ప్రొఫెసర్ మల్లేశం జేబీ రాజు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ అలెగ్జాండర్ , గొల్లపల్లి దయానంద్ గారు, హైకోర్టు జీపీ గడ్డం వీరు , తదితర రైల్వే ఉద్యోగస్తులు బంద్ సేవ మండల నాయకులు ప్రజలు పాల్గొని స్వామి ని అభినందించారు.



# అంబరాన్నంటిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## పాఠశాల రోజులను

## నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు!

## జ్ఞాపకాల పందిరి కింద ఒకటైన పాతతరం

## ఘనంగా ముగిసిన ఆత్మీయ సమ్మేళనం..

**మర్రిగూడ, మే 24(ప్రజాజ్యోతి )**

:కాలం ఎంత వేగంగా పరిగెత్తినా, జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించినా.. బాల్యపు జ్ఞాపకాలు, చదువుకున్న పాఠశాల రోజులు ఎప్పటికీ మరువలేనివని నిరూపించింది.మర్రిగూడ మండలంలోని శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నాడు పాఠశాలలో జరిగిన 2009-10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేలనం ఎంతో ఘనంగా, భావోద్వేగాల మధ్య జరిగింది. దాదాపు పదహారేళ్ల తర్వాత సహచర విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోవడంతో పాఠశాల ఆవరణమంతా కోలాహలంగా మారింది.ఉదయం 10 గంటలకే మొదలైన ఈ కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులు మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఈరోజు సమాజంలో వివిధ రంగాలల్లో స్థిరపడటం చూడటం ఎంతో గర్వంగా ఉందన్నారు.చదువుకునే రోజుల్లో క్లాస్ రూమ్‌లో కూర్చున్న సీట్లలోనే మళ్లీ కూర్చొని నాటి జ్ఞాపకాలను, చేసిన అల్లరిని అందరూ నెమరువేసుకున్నారు. చాలా కాలం తర్వాత కలుసుకోవడంతో యోగక్షేమాలు అడిగి తెలుసు కుంటూ, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.మధ్యాహ్నం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసిన అనంతరం, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఆటపాటలతో సాగిన ఈ సమ్మేళనం, బరువెక్కిన హృదయాలతో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకోవడంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, రామకృష్ణ,ఆనంద్ ప్రసాద్, ప్రమోద్,నర్సింహా,శ్రీదేవి, స్వప్న, అన్నపూర్ణ, పూర్వ విద్యార్థులు కుక్కల వెంకటేష్, మెండే రమేష్, మంజుల, నాగరాజు, సుధాకర్, శంకర్,మహేందర్, సోని, రజిని, పరమేశ్వరి, రేవతి, సంతు తదితరులు పాల్గొన్నారు.



# పాలక వీడు లో దర్జాగా అక్రమ ఇసుక దందా

పాలకవీడు, మే 24(ప్రజా జ్యోతి ):



సూర్య పేట జిల్లా పాలక వీడు మండలంలో అధికార పార్టీ అండ దండల తో ఇసుక దందా మూడు పూలు ఆరు కాయలు చందంగా నడుస్తుంది. మండలంలోని మూసి పరివాహక గ్రామలైన సింగారం, ఎల్లా పురం, సజ్జపురం గ్రామాల నుండి పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుక అక్రమ రావణా కు తాశీల్దార్ ఆఫీస్ నుండి కానీ, పోలీస్ స్టేషన్ నుండి కానీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రోజు వందల ఇసుక ట్రాక్టర్లు అక్రమ రావణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని ప్రజలు అంటున్నారు. పోలీస్ స్టేషన్ ముందు నుండి పగలు, రాత్రి అని లేకుండా అతి వేగంతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్ల గురించి తెలియక పోవటం ఏమిటని మండల ప్రజలు అనుకొంటున్నారు. ఇసుక ట్రాక్టర్ల ఫోటోలు ఎవరైనా తీసిన, వెంటనే ఆ వ్యక్తి కి మండల అధికార పార్టీ ముఖ్య నాయకుడి నుండి ఫోన్ వస్తుందని ఆ ట్రాక్టర్లు మావే వాటి విషయం గురించి ఏమీ పట్టించు కోవద్దు అని అధికారులను హెచ్చరిస్తుంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో ప్రతి దందా లో ఆ నాయకుడు పాత్ర ఉన్నట్లుగా మండల ప్రజలు చర్చించు కొంటున్నారు. ఇదే అదునుగా ఇసుక మాఫియా జోరుగా నడుస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. ఎదో ఒకరోజు ఇసుక ట్రాక్టర్ పట్టుకోగానే అధికార పార్టీ నాయకుల ఫోన్ చేసి ట్రాక్టర్లను వదిలేయాలని వత్తిడి చేస్తారని, కొన్ని ఫార్మాలిటీస్ తో నడుస్తాయని ట్రాక్టర్ డ్రైవర్లు అనుకొంటున్నారని మండల ప్రజలు అనుకొంటున్నారు. ఇకనైనా అధికారులు ద్రుష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

# ఐకేపీ సెంటర్‌లో అగ్ని ప్రమాదం..



## గ్రామస్తుల అప్రమత్తతతో తప్పిన భారీ నష్టం

ఆత్మకూర్ ఎం మే 24 (ప్రజాజ్యోతి)

ఆత్మకూరు మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఉన్న ఐకేపీ



సెంటర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఘటన జరిగిన వెంటనే గ్రామస్తులు, రైతులు అప్రమత్తమై ధాన్యం కుప్పలకు మంటలు వ్యాపించకుండా సమయస్ఫూర్తితో చర్యలు చేపట్టారు. రైతులు, గ్రామ యువకులు కలిసి మంటలను అదుపులోకి తీసుకురావడంతోఅదేవిధంగా సమయానికి ఫైరింజన్ రావడం తో పెద్ద ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాద సమయంలో ఐకేపీ సెంటర్‌లో భారీగా వరి ధాన్యం నిల్వ ఉండటంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. అయితే గ్రామస్తుల వేగవంతమైన స్పందనతో ధాన్యం కుప్పలు రక్షించబడగా, ఎటువంటి ప్రాణనష్టం గానీ,ఆస్తి నష్టం గానీ జరగలేదు. ఈ ఘటనకు విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమని పలుమార్లు ఏఈ కి లైన్ మెన్ కు మొరపెట్టుకున్న విద్యుత్ వైర్లు కిందికి ప్రమాదంగా ఉన్నాయని విద్యుత్ అధికారులకు చెప్పిన పెడచెవిన కూడా పెట్టలేదని వారి నిర్లక్ష్యం తోనే ఈ ప్రమాదం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. అలాగే ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల ఐకేపీ సెంటర్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం నిల్వ ఉండి ప్రమాద పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాల్వపల్లి రైతులు డిమాండ్ చేశారు.

# ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి....ఎస్ఐ నరేష్

-ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్

-నంబర్ ప్లేట్ లేని 16 వాహనాలు సీజ్ చేసిన పోలీసులు

హుజూర్ నగర్ మే 24(ప్రజా జ్యోతి)

ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని హుజూర్ నగర్ ఎస్ఐ చలిగంటి నరేష్ సూచించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు శనివారం రాత్రి హుజూర్‌నగర్ పట్టణంలో పోలీస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంతో పాటు మండలంలో ఎక్కడైనా నంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సిజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్ లేని 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ వెల్లడించారు. ప్రతి ద్విచక్ర వాహనానదారులు హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు నాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధంతో సామాన్యుడిపై మోయలేని భారం

## సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తీవ్ర ఆందోళన

ఆలేరు మే 24 ప్రజా జ్యోతి

అమెరికా,ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై జరుపుతున్న యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ఏర్పడిన సంక్షోభం భారతదేశంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పడిందని వారి వంటింటి బడ్జెట్‌ను తలకిందులు చేస్తోందని సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సిపిఎం నాయకులు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ ఇంతియాజ్ ఇర్ఫాన్ అభినందన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన “అంతర్జాతీయ యుద్ధాలు - దేశీయ నిత్యావసరాల ధరలపై ప్రభావం” అనే సెమినార్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్.?ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం తన అవసరాలకు కావాల్సిన ముడిచమురులో 85 శాతానికి పైగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుందని ఆయన గుర్తుచేశారు. ఇరాన్ ‘స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్’ జలమార్గాన్ని మూసివేయడంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయని, దీనివల్ల దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. లారీల రవాణా ఛార్జీలు పెరగడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కూరగాయలు, వంటనూనెల ధరలు మార్కెట్లో సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరాయని మండిపడ్డారు. నిత్యం వాడే సబ్బులు, ప్యాకేజ్డ్ వస్తువులపై కంపెనీలు భారాలు మోపుతున్నాయని విమర్శించారు.

?యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా రసాయన ఎరువుల ముడిపదార్థాల సరఫరా దెబ్బతిని, దేశంలో ఎరువుల కొరత, ధరల పెరుగుదల ఏర్పడిందని, దీనికి తోడు డీజిల్ ధరల పెరుగుదల వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముడిచమురు దిగుమతుల కోసం దేశం ఎక్కువ డాలర్లను ఖర్చు చేయాల్సి రావడంతో అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ తీవ్రంగా పడిపోతోందని, ఫలితంగా విదేశాల నుండి వచ్చే ప్రతీ వస్తువు ప్రియమవుతోందని అన్నారు. ఒక సగటు కుటుంబంపై నెలకు కనీసం రూ. 2,500 ల అదనపు భారం పడుతున్నా కేంద్ర ప్రభుత్వం ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ?యుద్ధాల పేరుతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దేశాలు అంతర్జాతీయ కార్పొరేట్ శక్తులు, చేస్తున్న దాడుల వల్ల ఇక్కడ ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలు



నలిగిపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ?ఈ సెమినార్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ మండల నాయకులు సూదగాని సత్య రాజయ్య జూకంటి పౌలు వడ్డేమాన్ ఘనగాని మల్లేష్ బాలరాజు మొరిగాడి మహేష్ చెన్న రాజేష్ మాదాని నవీన్ యాసారపు ప్రసాద్ కాసుల నరేష్ మోరీ గాడి అజయ్ ముప్పిడి యాదగిరి సంఘీ రాజు పిక్క గణేష్ చింతల సరిత నాగరాజు మహిళా సంఘం నాయకులు మోరిగాడి భాగ్యలక్ష్మి మోరీగాడి స్వరూప. ఘనగాని భాగ్యలక్ష్మి మొరిగాడి మహాలక్ష్మి అనిత. బొప్పిడి యశోద పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పు... కాలిన విద్యుత్ మోటార్





## గోవింద పురంలో నీటి సరఫరాకు అంతరాయం

**హుజూర్ నగర్ మే 24 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని గోవింద పురం ఎనిమిదో వార్డు ప్రజలకు తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోవిందా పురం ప్రాంత ప్రజలకు నీటిని అందించే విద్యుత్ మోటార్ శనివారం రాత్రి అగ్నికి ఆహుతైంది.గోవిందాపురం నుండి రామస్వామి గట్టుకు వెళ్లే మార్గంలో ఉన్న నాగమయ్య స్వామి దేవాలయం సమీపంలోని పంట పొలాల్లో రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టగా, మంటలు వేగంగా వ్యాపించి సమీపంలో ఉన్న తాగునీటి మోటార్‌ను అంటుకున్నాయి. దీంతో మోటార్ పూర్తిగా కాలిపోయి నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనతో గోవిందాపురం ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వరి కొయ్యలను కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మోటార్ మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

**నీటి సమస్యను పరిష్కరిస్తాం**

**ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోల ఉదయభాను**

శనివారం రాత్రి జరిగిన ఘటనకు వార్డు ప్రజలకు అందించే మోటర్ కాలిపోవడం దురదృష్టకరమని వెంటనే మోటర్ కి మరమ్మతుల్ని చేయించి నీటి సమస్యను అధిగమిస్తామని ఆమె తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**నూతనకల్... మే 24 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన దాసరోజు శివకోటయ్య చారి ఇటీవల మృతిచెందగా తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని ఆదివారం ఆర్థిక సహాయంగా



అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ , మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు,మాజీ వార్డు సభ్యులు గాజుల ఉపేందర్,రైతు సమితి మాజీ కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు,కొరివి సైదులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న,నాయకులు నెల్లుట్ల వీరస్వామి,కంది ప్రసాద్, బయ్య దేవయ్య,బంటు సంతు, బొడ్డు వెంకటేష్ ,ఏర్పుల రంగయ్య,గాజోని గంగయ్య, జటంగి శ్రీను,బొడ్డు సైదులు, గాజుల సుదర్శన్,బాలయ్య, యాదగిరి,బిక్ష ం,సైదులు, వీరయ్య,ప్రవీణ్,విజయ్ కుమార్, దుర్గయ్య,మల్లయ పాల్గొన్నారు.

## డిడి యాదగిరి ఛానల్ ఆట పాట సీజన్ -3 విజేతగా హేనా గ్రేస్

**నిడమానూరు, మే24(ప్రజాజ్యోతి):**

మండలంలోని వెంగన్నగూడెం గ్రామానికి చెందిన పొట్టే పాక అంజయ్య కవిత ఉప సర్పంచ్ కుమార్తె హేనా గ్రేస్ ధురదర్శన్ (డిడి యాదగిరి)-ఛానల్ రామంతపూర్ లో ఆటపాట ప్రోగ్రాం నిర్వహించగా సీజన్- 3లో సింగర్ హేనా గ్రేస్ విజేతగా నిలిచింది .ఈ సందర్భంగా ఆట పాట సీజన్ -3 విజేత సింగర్ హేనా గ్రేస్ మాట్లాడుతూ నా గెలుపు వెనకాల మా తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని నా గెలుపు మా తల్లిదండ్రులకే అంకితం అని భావోద్వేగానికి లోనైయ్యారు.అనంతరం గోరేటి వెంకన్న చేతుల మీదుగా మొదటి బహుమతి అందజేశారు.



## తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ డీవీ కి ఘన సన్మానం!

**'డివి' నియామకం శుభపరిణామం..**

**వివిధ సంఘాల ప్రముఖుల ఆధ్వర్యంలో**

**అత్యంత వైభవంగా సత్కారం.**

**పురగిరి క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌కు వెల్లువెత్తిన అభినందనలు:**

**శాలువాతో సత్కరించిన మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు.**

**కోదాడ రూరల్, మే 24( ప్రజాజ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర పురగిరి క్షత్రియ పెటిక కార్పొరేషన్ ప్రథమ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం చేత నూతనంగా నియమితుడైన దొంగరి వెంకటేశ్వర్లుకు వివిధ వర్గాల, సామాజిక సంఘాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనను పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో పలు సంఘాల ముఖ్య నాయకులు చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లును కలిసి, శాలువా కప్పి, పూలమాలలు వేసి అత్యంత వైభవంగా సత్కరించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు మాట్లాడుతూ,అంకితభావం, నిరంతర శ్రమ, సేవాతత్పరత కలిగిన బలమైన నాయకుడు దొంగరి వెంకటేశ్వర్లును పురగిరి క్షత్రియ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా నియమించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం ద్వారా సమాజంలోని వెనుకబడిన, నిరుపేద వర్గాలకు అందే సంక్షేమ ఫలాలు మరింత వేగంగా చేరువవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నేతృత్వంలో కార్పొరేషన్ రాబోయే రోజుల్లో మరింత బలోపేతం అవుతుందని, పెటిక కులబాంధవుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఈ పదవి ఎంతో ద పేర్కొన్నారు.?అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మట్టపల్లి అన్నదాన సత్రం అధ్యక్షుడు, కోకాపేట భవన నిర్మాణ కమిటీ సభ్యుడు తీపురిశెట్టి రాజు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు, వాసవి భవన్ నిర్వాహకుడు చల్లా ప్రకాష్ రావు మాట్లాడుతూ, దొంగరి వెంకటేశ్వర్లుకు కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం అత్యంత శుభపరిణామన్నారు. నిరంతరం సమాజ సేవలో ముందుండే వారికి ఇలాంటి పదవులు దక్కడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, మట్టపల్లి అన్నదాన సత్రం అధ్యక్షుడు తీపురిశెట్టి రాజు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు చల్లా ప్రకాష్ రావులతో పాటు కాచిరాజుగూడెం గ్రామ సర్పంచ్ కాచవరపు నరసింహారావు తదితర ప్రముఖులు పాల్గొని చైర్మన్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

